16 జంపరాక్సికోం	15116	అబ్దుల్ సత్తారుసా॥ [illegible] అదాలతు [illegible] ఆదిలాబాదు
17 బాయిలుమాదాపుఖ్మలీ	15418	సయ్యదు [illegible] అలీఖాన్ సా॥ జాగీర్దారు [illegible]
18 పాంటాన్ ఇస్టేబర్ జర్కిన్	15530	కమాన్ అబుల్ రహీమాన్ ఖాన్ [illegible] నగరు నాంపల్లి
19 జరీమధుర చీర	15608	[illegible] సా॥ దేవిడీ నవాబు [illegible] జంగుబహాదర్ [illegible]
20 స్లిప్పింగు సూటు	15646	ఎన్. ఎన్. రెడ్డిగారు ఇంజనీరు [illegible] ఖమ్మం
21 ట్వీడ్ షేర్వానికొరకు	15998	ఎస్. ఎమ్ [illegible] అన్వాయమంజిల్ [illegible]
22 మహారాణీకడియాలము	16871	సయ్యదు [illegible] సా॥ [illegible] మిర్యాలగూడ నల్లగొండజిల్లా
23 సూటుకేసు [illegible]	17394	మీర్ [illegible] అలీఖాన్ సా॥ [illegible] సయ్యదురజాక్ గారిద్వారా
24 కమడ్ ప్రింటెడ్ చీర	17805	ఖాజ [illegible] సా॥ వకీలు [illegible] నిజామదు కరీంనగర
25 స్పీడ్ [illegible]	17992	[illegible] రామస్వామి [illegible]
26 ఖాదీ [illegible]	19807	[illegible] నవాబు [illegible] జంగుబహాదరుద్వారా
27 వాటర్ ప్రూఫు	20311	పి. ముత్తుస్వామి దేవిడీ నవాబు [illegible] జంగుబహాదరు
28 జంపరాక్సికాప	20659	మిస్టర్ బి. శ్యామసింగు గౌలీగూడ హైదరాబాదు
29 బువింగ్ చీర	21657	మిసెస్ హైదరలీఖాన్ సా॥ [illegible] హైద.
30 బనారసీ [illegible] చీర	21755	[illegible] సా॥ అహమదు [illegible]
31 పట్టుటోపీ	23248	[illegible]
32 బువింగుచీర	23249	[illegible] ఔరంగాబాదు
33 శాలు [illegible]	24062	[illegible] సా॥ నెం. 1990 యూసుఫ్ బిల్డింగు [illegible]
34 ట్వీడ్ షేర్వానికొరకు	24921	మిస్టరు యస్. వి. వి. రెడ్డి బొల్లారం
35 సెర్జ్ షేర్వాని కొరకు	25107	అహమదు [illegible]
36 అల్పాం [illegible]	25332	కె. [illegible] గారు [illegible]
37 మహారాణీకడియారం	25446	సయ్యదు [illegible] సా॥ [illegible] మంచిర్యాల
38 కోటన్ సూటిని	25002	[illegible] అలీఖాన్ సా॥ [illegible] ఖాతిపేట
39 [illegible]	27189	మిస్టరు ఎం. ఎం. [illegible]
40 శాలు [illegible]	29692	గులాం [illegible] సా॥ [illegible] నాంపల్లి
41 గ్రామాఫోను [illegible]	30349	మీర్జా అబ్దుల్లా బేగుసా॥ [illegible] జిల్లా నల్లగొండ
42 ఒకథాను [illegible]	30535	[illegible] ఖాన్ సా॥ దేవిడీ [illegible] జంగుబహాదరు
43 [illegible]	32075	మిసెస్ [illegible] సా॥ బంజారహిల్ హైద్రాబాదు
44 [illegible] చీర	32143	మిస్టరు [illegible] ఎచ్. ఎం. [illegible]
45 [illegible]	32333	మీరు [illegible] అలీఖాన్ సా॥ [illegible]
46 [illegible]	32986	[illegible] మహబూబునగరు
47 [illegible] చీర	33115	శంకరబాయి [illegible] గౌలిగూడ
48 ఆర్టిఫిషల్ [illegible]	34232	[illegible] ఖాన్ సా॥ [illegible]
49 [illegible]	35228	మిస్టరు [illegible] దేవిడీ నవాబు [illegible] బహాదరు
50 [illegible]	36285	మీర్జా [illegible] బేగుసా॥ [illegible] హైద్రాబాదు
51 బువింగుచీర	36500	[illegible]
52 అత్తరుదాన్ [illegible]	38000	మీర్జా [illegible] బేగుసా॥ [illegible]
53 [illegible]	40261	
54 [illegible] పెట్టె	41700	ఎం. రామకృష్ణారావు గారు [illegible] మహబూబునగరం
55 [illegible] ప్రింటెడుచీర	42055	యస్. [illegible] అలీఖాన్ సా॥ [illegible] మహబూబునగరం
56 సర్జ్ షేర్వానికొరకు	42256	బి. జి. [illegible] సా॥ [illegible] హైద్రాబాదు
57 అర్టిఫిషలుచీర	42299	" "
58 ఒకథాన్ మల్మల్	43169	మహమ్మదు [illegible] ఖాన్ సా॥ జాగీర్దారు [illegible]
59 [illegible] పెట్టె	43195	మహమ్మదు సర్దారుఖాన్ సా॥ [illegible]
60 [illegible]	43597	డాక్టరు సయ్యదలీ సా॥ [illegible] ఇల్లునెం. 8005
61 ఒకథాన్ [illegible]	43695	ఎం. [illegible] సా॥ [illegible] మంజిల్ [illegible]
62 [illegible]	43961	సయ్యదు మహమ్మదు [illegible] సా॥ [illegible]
63 [illegible]	43984	జి. గోవిందరావు [illegible] మహబూబ్ నగరం
64 [illegible]	44429	మహమ్మదు [illegible] సా॥ [illegible]
65 చిన్న గ్రామఫోను	44819	[illegible] సా॥ [illegible] ఖాన్ సా॥ [illegible]
66 రెండుపల్లాలబనారసు	44820	[illegible] సయ్యదు మహమ్మదు [illegible] సా॥ [illegible]
67 సూటుకేసు [illegible]	45110	[illegible] రహీమాన్ సా॥ ఉస్మానియా యూనివర్సిటీ
68 అత్తరుదాను [illegible]	45361	మహమ్మదు [illegible] సా॥ [illegible] ఆదిలాబాదుజిల్లా
69 [illegible]	45522	యం. ఎక్బాలలీ [illegible] సా॥ [illegible]
70 [illegible]	46353	యం. [illegible]
71 బనారసీ [illegible] చీర	47170	[illegible] మహబూబు [illegible]
72 బోస్కీచీర	47679	మహమ్మదు [illegible] అలీఖాన్ సా॥ [illegible]
73 [illegible]	48985	[illegible] సా॥ [illegible]
74 [illegible]	49817	[illegible]
75 శాలు [illegible]	50276	మహమ్మద [illegible] సా॥ [illegible]
76 [illegible]	50287	ఎ. [illegible] దేవిడి
77 బోస్కీచీర	50672	ఎ. [illegible]
78 మహారాణీ కడియారం	50876	రామాచారిగారు 6979 [illegible]
79 [illegible]	51750	యం. షరీఫుద్దీన్ సా॥ అహమదు [illegible]
80 [illegible]	52505	మిసెస్ ఏ. ఆర్. ఖాన్ సా॥ [illegible]
81 [illegible] షేర్వానికొరకు	52676	కె. ఎ. షరీఫ్ సా॥ [illegible]
82 [illegible]	55950	[illegible] దేవిడి నవాబు [illegible] జంగుబహాదరు
83 మహారాణికడియారము	59215	డబ్ల్యు బి. [illegible] సా. నిజాం [illegible]
84 ప్రింటెడుకమడ్ చీర	59385	మహమ్మదు [illegible] సా. [illegible]
85 [illegible]	59502	[illegible] సా. బి. ఎ. [illegible] హైదరాబాదు
86 [illegible] షేర్వానికొరకు	60217	కె. సుబ్బారెడ్డిగారు [illegible] హైదరాబాదు
87 [illegible] పెట్టె	60506	మహమ్మదు [illegible]
88 [illegible]	60678	[illegible]
89 ట్వీడు షేర్వానికొరకు	60901	సయ్యదు మహ [illegible]
90 [illegible]	64487	మిస్టరు [illegible] ఉస్మానియా యూనివర్సిటీ
91 బోస్కీచీర	62900	మిస్టరు [illegible] హైదరాబాదు
92 [illegible]	63207	[illegible]
93 [illegible]	64435	అబ్దుల్ [illegible]
94 ట్వీడు కోటుకొరకు	62867	[illegible] నెం. 789 [illegible]
95 [illegible] చీర	64945	యం. ఏ. [illegible] సా. ఏ. బి. [illegible] హైదరాబాదు
96 [illegible]	67435	మిస్టరు [illegible]
97 [illegible]	67891	మీర్జా [illegible] బేగుసా. 778 [illegible] హైద.
98 మహారాణికడియారం	68447	బి. బి. [illegible] ఎ. కె. [illegible] హైద్రాబాదు
99 [illegible] కోటుకొరకు	69168	యం. షరీఫుద్దీన్ అహమదుసా. [illegible]
100 [illegible] చీర	94920	[illegible]

వ్యాసకర్తలకు మనవి

[illegible] మా పత్రికను [illegible] వ్యాసకర్తలు [illegible] కార్యాలయమునకు చేరునట్లు పంపగలరని ప్రార్థించుచున్నాము.

సంపాదకుడు

గోలకొండపత్రిక

ధాతృ నామ సం॥ ఫాల్గుణ శు॥

గురువారము

బావుల శాఖ నివేదిక (౧౩౪౨ ఫ.)

మ. ఘ. వ. నిజాం ప్రభుత్వమువారి బావులశాఖ (Well-Sinking Department) యొక్క [illegible] నున్నది. ఆశాఖయొక్క అధికారియగు [illegible] మగారు, [illegible] వాల వత్సరమునకు [illegible] నా ధారణముగా ప్రభుత్వ శాఖల నివేదికలు [illegible] కార్యములను విశేషముగ చెప్పకొని, లోపములను చెప్పరు [illegible] వదలివేయు చుందురు. కాని మాగారి నివేదిక లో ౧౩౪౨ ఫ.లో [illegible] చేసిన అటంకములన్నియు, ఎట్టి దాపరికము లేనట్లు వర్ణింపబడినవి. [illegible] ౧౩౪౨ ఫ.లో బావులశాఖలో జరిగినని మగారికే అసంతృప్తి [illegible] నట్లు కనిపించును.

[illegible] బావుల [illegible] శాఖపని [illegible] దాదాపు [illegible] సహాయకులు [illegible]

[illegible] ఊపిరియు ఈ డివిజనుకు కావలసిన ఉద్యోగుల జీతము విషయములో పై అధికారుల నిర్ణయమునకు లోబడి మగారు ఉద్యోగులను సంపాదించజాలక, [illegible] వున్నదోయని ఘోష [illegible] చున్నారు.

పనివాండ్ర విషయములో నేగాక పనిముట్ల విషయములోగూడ మందప్రభ మే [illegible] ఎట్లో మగారు [illegible] యిపోయి అక్కడ మంచి పంపులను ఆర్డరిచ్చుటకు అధికారము లభించినను, [illegible] సంవత్సరాంతమువరకు గూడ పంపులురాక, [illegible] డివిజనులకు [illegible] పని [illegible] చున్నది.

ఇన్ని కష్టములున్నప్పటికి, జరిగిన పని [illegible] గా, ౧౪ క్రొత్త బావులు త్రవ్వించబడెను. ౧౫ క్రొత్తగా [illegible] బావులు మరమ్మత్తు చేయబడెను. ౭౫ ప్రాతబావులు బాగుచేయబడెను. [illegible] ఖర్చు ఆయెను. ఇవిగాక ౯౯ బావులు అఖరు లోనుండెను. ౧౦ బావులకై మాత్రము [illegible] వదలివేసిరి. మొత్తము ఈశాఖ చేసిన వ్యయములో ఉద్యోగుల జీతములు, భవనములకై అయిన ఖర్చు ౧౩౪౧ ఫ.లో వేయించక [illegible] ౧౩౪౨ ఫ. లో వేయింటికి [illegible] హెచ్చెను. ఇంతేగాక [illegible] ఖర్చుతో ౫౦ బావులు పూర్తి చేయబడెను, ఒకగుంట [illegible] బడి వదలివేయబడెను. అనేకస్థానములలోని [illegible] గ్రామములలో గ్రామసంఘమువారు మంజూరు చేసిన వ్యయముతో [illegible] బావులు నిర్మించబడెను, ౧౦ఊత గుంటలుత్రవ్వి వదలివేయబడెను. మరి రెండు వ్యవసాయపు బావులుగూడ పూర్తి చేయబడినవి.

ఈ బావుల శాఖక్రిందికి కొంత గ్రామ పునర్నిర్మాణ కార్యముకూడ ఎట్లు [illegible] తెలియుటలేదు. మగారు [illegible] సహాయముతో [illegible] గ్రామములలో [illegible] ప్రచారము చేయవలెనని [illegible] అంత [illegible] భగ్నమాయెను. ఈశాఖం [illegible] ప్రభుత్వమువారికి [illegible] వేయవలసి [illegible] నుండి [illegible] లభించక, వర్షాకాలములో [illegible] కలిగిన అశాభంగమునుగూడ [illegible]

[illegible] మున [illegible] ఉన్నదని [illegible] ప్రభుత్వమువారి [illegible] అంద [illegible]

రజతోత్సవనిధినుండి ప్రజాహితసంస్థలకు విరాళములు

మ.ఘ.వ.ప్రభువుగారు మంజూరుచేసినవి

ఆంధ్రవిద్యాసంస్థలకు వేయబడిన దానములు

ప్రభుత్వప్రకటనశాఖవారు రజతోత్సవసందర్భమున మ.ఘ.వ. నిజాం ప్రభువుగారిచే ప్రజాహితసంస్థలకు మంజూరుచేయబడిన మొత్తం విరాళములను ప్రకటనద్వారము తెలిపినారు.—

[౧] ఆ. [illegible] ముస్లిముజ—రూ ౪౦౦౦, [౨] మదర్సఆజ్వారియల్ ఉలూం, నాంపల్లి [illegible]—రూ ౪౦౦౦లు, [౩] [illegible] పర్వారిపాపజీవా మున్నావారి—రూ ౨౦౦౦౦లు, [౪] [illegible] రూ ౩౦౦౦౦లు, [౫] [illegible] రూ ౫౦౦౦లు, [౬] [illegible] రూ ౧౦౦౦౦లు, [౭] [illegible] రూ ౧౦౦౦౦లు, [౮] [illegible] రూ ౧౦౦౦౦లు, [౯] [illegible] రూ ౧౦౦౦౦లు, [౧౦] [illegible] రూ ౪౦౦౦లు, (౧౧) [illegible] రూ ౨౦౦౦లు, (౧౨) [illegible] రూ ౧౦౦౦౦లు, (౧౩) [illegible] రూ ౨౦౦౦లు, (౧౪) [illegible] రూ ౧౦౦౦౦లు, (౧౫) [illegible] రూ ౫౦౦౦లు, (౧౬) [illegible] రూ ౫౦౦౦లు, (౧౭) [illegible] రూ ౧౦౦౦౦లు, [౧౮] [illegible] రూ ౪౦౦౦లు, [౨౦] కోఠిగూడలో హిందూ విద్యార్థిని వసతిగృహము—రూ ౨౦౦౦౦లు, (౨౧) హిందూ అనాథాలయము—రూ ౧౦౦౦౦లు, [౨౨] [illegible] రూ ౧౦౦౦౦లు, (౨౩) విద్యార్థి అనాథాలయము—రూ ౧౦౦౦౦లు, (౨౪) కరణ్యశ్రో [illegible] స్కూలు, [illegible] రూ ౧౦౦౦౦లు, [౨౫] [illegible] స్కూలు, గోలకొండ—రూ ౫౦౦౦లు, [౨౬] [illegible] బాలికలఉన్నత పాఠశాల—రూ ౩౦౦౦లు, (౨౭) [illegible] బాలికల పాఠశాల—రూ ౧౦౦౦౦లు, [౨౮] [illegible] స్కూలు—రూ ౫౦౦౦లు, (౨౯) [illegible] స్కూలు—రూ ౧౨౦౦౦లు; [౩౦] [illegible] రూ ౫౦౦౦లు, [౩౧] [illegible] రూ ౧౦౦౦౦లు, (౩౨) [illegible] బాలికల పాఠశాల—రూ ౧౦౦౦౦లు, (౩౩) [illegible] బాలికల పాఠశాల—రూ ౧౦౦౦౦లు, [౩౪] [illegible] రూ ౪౦౦౦లు, [౩౫] [illegible] స్కూలు, [illegible] రూ ౫౦౦౦లు, [౩౬] [illegible] స్కూలు, గౌలిగుడ—రూ ౫౦౦౦లు, [౩౭] [illegible] స్కూలు—రూ ౫౦౦౦లు, (౩౮) మార్వాడీ బాలికల పాఠశాల—రూ ౫౦౦౦లు, [౩౯] గుజరాతి బాలికల పాఠశాల—రూ ౫౦౦౦లు, [౪౦] [illegible] మలక్పేట—రూ ౨౦౦౦౦లు, (౪౧) [illegible] నాంపల్లి—రూ ౫౦౦౦లు, (౪౨) [illegible] రూ ౧౦౦౦౦లు, (౪౩) కర్ణాటక్ కన్నడ స్కూలు, గౌలిగుడ—రూ ౫౦౦౦లు, (౪౪) వివేకవర్ధని బాలికల పాఠశాల [illegible] పాఠశాల—రూ ౪౦౦౦లు, (౪౫) బేగంపేట బాలికల పాఠశాల—రూ ౫౦౦౦లు, (౪౬) మద్రసై [illegible]—రూ ౨౦౦౦౦లు, (౪౭) [illegible] స్కూల్, సికిందరాబాదు—రూ ౧౦౦౦౦లు, [౪౮] [illegible] బొలారం—రూ ౧౦౦౦౦లు.

ఇట్లు మొత్తము [illegible] రూ ౩౪౦౦౦౦లు. [illegible] రూ ౧౦౦౦౦లు.

స్పెయినులో యుద్ధము

కలకత్తా [illegible], మార్చి ౧౭

ఇటలీవారు తటస్థవిధానమునకు వ్యతిరేకముగ ప్రవర్తించుచున్నారనియు మాడ్రిడు యుద్ధరంగమున తిరుగుబాటుల సేనలలో ౨౫ వేల మంది సైనికులున్నారనియు ఆక్షేపణలేఖను స్పెయినుప్రభుత్వమువారు సమితి సంఘమునకు పంపిరి.

గుడలజర యుద్ధము

[illegible], మార్చి ౧౭

గుడలజారనగరమున ఉత్తరపార్శ్వములకు తీవ్రయుద్ధము జరుగుచున్నది. [illegible] గుడలజగను సంరక్షింపవలయునని [illegible] ప్రభుత్వసేనాని కొన్ని సైనికదళములను రణరంగమునకు పంపినవార్త వచ్చినది. ఈనాలుగుదినములు జరిగిన యుద్ధమున తిరుగుబాటుదారులలో ౩౦౦౦మంది సైనికులు మరణించిరని ప్రభుత్వమువారు ప్రకటన గావించుచున్నారు.

మాడ్రిడు మార్చి ౧౭

[illegible] తిరుగుబాటుదారులు మాడ్రిడు [illegible]

[illegible] మార్చి ౧౭

[illegible] ౪౦౦ మంది [illegible]

[illegible] ఉద్యోగులు

లండను, మార్చి ౧౭

[illegible] ఇటలీ, [illegible] పోలండు దేశముల [illegible]

[illegible] ప్రభుత్వమునకు ఆయుధ సామగ్రి

జిబ్రాల్టరు, మార్చి ౧౭

[illegible] ప్రకటన గావించుచున్నారు.

మాడ్రిడు, మార్చి ౧౭

స్పెయినుప్రభుత్వమువారు [illegible] ఇటలీకైనికాధికారిని [illegible] స్పెయినులో తిరుగుబాటుదారు [illegible] ఇటాలియనులు, [illegible] యుద్ధము చేయుచున్నారనియు వీరిలో దాదాపు [illegible] ఇటాలియనులు గుడలజరరంగమునం దున్నారనియు [illegible] స్పెయినుఅధికారులు [illegible] ఇటలీ అధికారులు [illegible] ఇటలీప్రభుత్వమువారు ధనమిచ్చుచున్నారనియు చెప్పెను.

గాంధీ మహాత్ముడు రాజప్రతినిధితో సంభాషించుననువార్త అసత్యము

ఢిల్లీ, మార్చి౧౪:-

గాంధి మహాత్ముడును రాజప్రతినిధియును కలసి మాటలాడుటకు అవకాశమును కలిగించునిమిత్తము చేయుచుండుగా యీనెల ౧౩వ తేదీని రాజప్రతినిధితో మాట్లాడితివనియు, సర్ తేజబహాదర్ సప్రూగారుకూడ రాజప్రతినిధితో మాటలాడిరనియును లాహోరునందలి ట్రిబ్యూనుపత్రికయును అలహాబాదు, కలకత్తా మున్నగు నగరములలో కొన్నిపత్రికలును ప్రకటించెను. డిల్లీవిలేఖరియీవార్తను తనకు తెలిపి నట్లు యీపత్రికలలో ప్రకటింపబడెను. ఇదికేవలముకల్పితము—బాధ్యతగలపత్రికలవారిట్టివార్తను ప్రకటింపగూడదు—నేను నాసికలోనుండుటవలన ఈనెల౧౩వ తేదీనిగూడ ట్రిబ్యూనుపత్రికలో నిట్టివార్త ప్రకటింపబడిన సమాచారము నాకు తెలియదు.” అని జి-డి- బిర్లాగారు చెప్పిరి.

శ్రీవారు రాజప్రతినిధితో సంభాషించెదరని వార్తలోజరిగిన భారత కాంగ్రెసు సంఘ సభలోకూడ మహాత్ముడు తెలిపియుండలేదు-ఇది కాంగ్రెసువిద్వేషులు కల్పించిరి- మహాత్ముడు రాజప్రతినిధినిగూడడు- అని ఢిల్లీ కాంగ్రెసు నాయకులు తెలిపిరి-

---

బర్మా రాష్ట్రి విశేషములు

రంగూన్ :మార్చి౧౩: —

సరిహద్దురక్షణలో చేరిన చిత్తుచట్టమును బర్మాశాసనసభ నేటిసమావేశమున రెండవసారి విమర్శనరాగాఅత్యధిక సంఖ్యాకులు దీనినినిరాకరించిరి-ఉద్యోగులజీతములకుచెందినచిత్తుచట్టముపై చర్చపూర్తి గాకుండానే సభను నేటికిచాలించిరి. మరల వచ్చేసోమవారము సమావేశమగును-

ఉద్యోగుల జీతములకుచెందిన చిత్తుచట్టముపై చర్చజరుగుచుండగా చర్చలో పాల్గొన ఉద్దేశించి బర్మాభాషలో తమభావము అనువెల్లడించుటకవకాశమును యూసాగారుఆక్షేపించిరి-అంగ్లములోనేమాట్లాడవలెనని అధ్యక్షుడుకోరిరి. అంతటయూసాగారు, వీరితోపాటు మరికొందరు సభనుండి లేచిపోయిరి.

తృతీయఆంధ్రరాష్ట్రి యువజనమహాసభ

ఆంధ్రరాష్ట్రి యువజనమహాసభ మొదటవి శాఖపట్టణములో ప్రారంభింపబడినట్టిది. మొదట అంతఎక్కువగాజరిగియుండలేదు. రెండవది కాకినాడలోజరిగినతర్వాత ఆంధ్రరాష్ట్రివిభాగాంతములందు యువజనసంఘములు స్థాపించబడెను. ౧౯౩౫-౩౬లో మీనూరాలిగారి నాయకత్వమున అఖిలభారత యువజనసంఘము బయలుదేరెను. ఈసంఘం ఆంధ్రరాష్ట్రిములో పనిచేసినట్లు మరెచ్చటనూ పనిచేయలేదని ఈ ౧౯౩౭ మార్చి ౧౩వ తారీఖున మచిలీపట్నములో కాట్రగడ్డ వెంకటనారాయణరావుగారి అధ్యక్షతన సమావేశమైన తృతీయమహాసభలో స్వాగతోపన్యాసమందు రామానందంగారు తెల్పిరి. వారుస్వయినుప్రజలను సహాయము చేయవలసినవనియు, తెలుగుభాషలో సామాన్యప్రజలకు అర్థమగువిధమున సంస్కృతగ్రంథములు వ్రాయవలెననియు, రైతుఉద్యమమునకు తోడ్పడవలెననియు, సామ్యవాదమునుస్వీకరించ వలెననియు యువజనులకు ప్రబోధించినతర్వాత అధ్యక్షులవారు తనఉపన్యాసమునొసగిరి. సభకుమొత్తం ౧౫౦౦ మందిప్రతినిధులువచ్చియుండిరి.

పరరాజ్యపు సేననైనను ఓడింపగలము

రషియాసంరక్షణపు ఏర్పాటులగూర్చి లండనులో రష్యారాయబారి ఉపన్యాసము

లండను: మార్చి ౧౩:-

లండనునగరమున సోవియటుఅభిమానులు జరిపినసభయందు లండనుయందలి రషియారాయబారి మెస్కీ-గారుపన్యసించుచు ఇట్లుచెప్పిరి:-

రషియాతోయుద్ధమునలుప కొన్ని రాజ్యములుగోరుచున్నవని ఇటీవల జరిగిన విషయములవల్ల స్పష్టమగుచున్నది. ఇటీవల జర్మని జపానుదేశములు గావించుకొనినఒడంబడిక రషియాతో పోరాడవలసినప్పుడు పరస్పరము సైనికసహాయము గావించుకొనుఉద్దేశముతో జరిగినదని రూఢిగ తెలియుచున్నది కాని రషియాప్రభుత్వమువారు ఇందులకు సంసిద్ధులైయున్నారు. రషియాదేశపు ఆసియాసరిహద్దులు యూరోపుసరిహద్దుల సంరక్షణము అన్నివిధములదుర్భేద్యమైయున్నది. రషియా వాయిసైబలము అన్నివిధముల శ్రేష్ఠమైనదిగనున్నది. ఇతరులసహాయము లేకయే రషియా పైదండెత్తివచ్చు పరరాజ్యపుసేననైనను ఓడింపగలమని నేను చెప్పగలను.

రషియా పైదండెత్తి పోవలయునని జర్మనివారి కెంతమాత్రము ఉద్దేశములేదని జర్మని ప్రముఖులు తెలుపుచున్నారు, ప్రాచ్యఖండమున తమఆధిక్యతను స్థాపించుకొనవలయునను ఉద్దేశము జర్మనికిలేదనియు అట్టిఉద్దేశమే యున్నచో ఫ్రాన్సు రషియఒడంబడిక రద్దు కావలయునని జర్మనివారు కోరియుండెదరని ఫ్రాంకుఫర్టుజీటంగు పత్రికవ్రాసినది.

జనపనారమిల్లు పనివాండ్ర సమ్మె

కలకత్తా: మార్చి ౧౩:-

వంగరాష్ట్రిమున మిల్లుపనివాండ్రసమ్మె పెరుగుచున్నది. ఇంతవరకు ౧౭ మిల్లులు మూతపడినవి. ౧౩,౦౦౦ జనపనారమగ్గములు మూలపడినవి. ౪౭,౦౦౦ మంది సమ్మెలోచేరిరి. వేతనములు హెచ్చించవలెననియు, పనిచేయు వ్యవధిని తగ్గించవలెననియు వీరుకోరుచున్నారు. ఉచితముగా వసతిగృహములను వారుకోరనిచ్చుట, గర్భిణీస్త్రీలకు సౌకర్యములు, సెలవుమున్నగువవి సమ్మెపనివాండ్రు కోరుచున్నారు. వీరు శాంతముగానుండిరి. ఈమిల్లులలో చాలభాగము ఆంగ్లేయులచే నిర్వహింపబడుచున్నవే.

దక్షిణకలకత్తాలో వేరొక జనపనార మిల్లునుండి నేడు ౩,౦౦౦ మంది పనివాండ్రు సమ్మెకట్టిరి

రైతులమహాసభను నిషేధించుట

పాట్నా: మార్చి ౧౩:-

జమ్మూరైతుల మహాసభను నిషేధించుచు ప్రభుత్వమువారు ఉత్తరువు ప్రకటించినటుల తెలియుచున్నది. కొన్నిరేవ్నలో చదువనున్ద్దేశించిన ఉపన్యాసములవలన ప్రజాశాంతికి భంగముకలుగునని ప్రభుత్వమువారు భావించిరి.

మధ్యరాష్ట్రిము నిరుద్యోగుల గష్టనివారణచుఆలోచన

మధ్యరాష్ట్రి ప్రభుత్వమువారు విద్యాశాఖాధ్యక్షుడు, వ్యవసాయశాఖాధ్యక్షుడు, ఒకకళాశాలాధ్యక్షుడు, ప్రస్తియంత్రాలయముల మేనేజరులలోనొకరు, మాంగనీసుగని ప్రతిశ్రమచేయువారల ప్రతినిధియొకరు. బొగ్గుగనిపరిశ్రమల ప్రతినిధియొకరు, అరాష్ట్రిశాసనసభలో నొకభాగమగు ఆసెంబ్లీ ప్రతినిధులిరువురు, ఒక్కొక్క-డివిజనుకు ఒక్కొక్క-రు చొప్పున నాలుగు డివిజనుల అనధికారప్రతినిధులును కలిసినఒక సలహాసంఘమును ఏర్పరచిరి. దీనికిపరిశ్రమలశాఖాధ్యక్షుడు కార్యదర్శిగనియోగించబడెను. ఈసంఘము అయిదేండ్లకాలము వీరకుండవలెను, చదువుకొన్నవారలలో నౌకర్లులేనివారికి నౌకర్లులభించునట్లు చేయుటకై ప్రభుత్వమువారికి సలహాలనిచ్చుచుండును. ఈసంఘమునకు నాగపూరు విశ్వవిద్యాపీఠపు వైస్ చాన్సెలరుగారు అధ్యక్షులుగ నియోగింపబడిరి. ఈసంఘము నూతనరాజ్యాంగము అమలగుట ప్రారంభమైనప్పటినుండి పని ప్రారంభించును. ఏప్రిలులో సమావేశమై నిరుద్యోగు లెందరున్నారో కనుగొనుటకై ఒకఉపసంఘమును నియోగింతురు. కానిఈలోగా ప్రస్తుతము ప్రభుత్వమువారు ఈసంఘమును ప్రాథమిక నివేదికలో చేయబడిన శిఫారసులు స్థానికపరిస్థితుల కెంతవరకుసరిపోవునో అభిప్రాయమడిగినారు

ప్రకటన

అజుమహాకమే నిజామతు ఆబుకారి ముమాలికు మహరూసె సరా-రుఅలీ వాకై చదాఅదిన బేస్తు న్న ౧౩౪౬ సాలు మిసల్‌నిషాన్ ౩ తంబర్ ౧౩౪౬ సాలు ౧౦౯

బఖర్ మతుజాగీరుదారు సాహెబ్ ... జదారునా హెబాకోవ రాజేమ ...

ఇందువల్ల తెల్యపర్చడమే ... గీరాతునమువాజియాతు ముక్తా మొక్క-అందరికీ సంది ... సాలు అబాయ ... ఖుదారు న్న ౧౩౪౬ ... ఆరంభం కాగలదు మరియు ... కుసీం ... ఖుదారు ... నుండి ... సాల గురువారంవరకు ... చికాగలను ... హేబుగా ... స్వయముగా ... క్కలనుపొందుటకువలనుగ ... వారలు తమతమ కోరుపనుబాజులను ... హాజరుపరంచి ... ను కాగపరుచా ... వంలో ఏమిఅభ్యంతరము ... కానియీవిషయములో మహాకమే ... లిఖితపూర్వకముగా యిచ్చినా ... ము ముఖ్యఅవసరం అయ్యియుంన్నది.

మదదుగారు నాజం

దివానీ జాబితాయొక్క సవరణ (చిత్తు) శాసనము

శ్రీయుత కొండా వెంకట రంగారెడ్డి గారు శాసనసభలో సభ్యులైన తర్వాత ఇదివరకే కొన్ని చిత్తుచట్టములను తయారుచేసి శాసనసభలో ప్రవేశపెట్టదలచి తదధికారులకు తెలియజేసి యుండిరి. ఈ క్రింది చిత్తుచట్టము వాటిలోనొకటి ప్రజలకు తెలియుటకై ప్రకటించుచున్నాము:—

ఖానూను

తజ్వీజుసాని దరఖాస్తువెంట, మొదటి తజ్వీజు బాబత్తు డిక్రీయొక్క గాని ఫైసలాయొక్క గాని, హుకుముయొక్క గాని నకలును జతపరచవలసిన అవసరము లేదని దీవానీ జాబితాలో సవరణచేయుట యుక్తము; కనుక ఈ క్రిందివిధముగా ఆజ్ఞాపించుచున్నది:—

సంగ్రహనామము ప్రారంభపు తారీఖు వ్యాప్తిప్రదేశము

దఫా ౧ ఈ ఖానూను "సర్కారు ఆలీవారి దీవానీజాబితాయొక్క సవరణ ఖానూను" అను పేర వ్యవహరించబడవచ్చును మరియు, జరీదాలో ప్రకటించబడిన తారీఖునుంచి సర్కారు ఆలీవారి రాజ్యమునందంతటను అమలులోనికి వచ్చును.

దఫా ౭౧వ యొక్క సవరణ

దఫా ౨. సర్కారు ఆలీవారి దీవానీ జాబితాలోని దఫా ౭౧ వలో ఇప్పుడున్న వాక్యములతరువాత ఈ క్రిందివాక్యములు చేర్చవలయును:—

"కాని, తజ్వీజుసాని దరఖాస్తువెంట, ఏ తజ్వీజును తజ్వీజుసాని చేయబడుతూవున్నదో అట్టి [మొదటి] తజ్వీజు సంబంధమైన ఫైసలాయొక్క గాని "డిక్రీయొక్క గాని హుకుముయొక్క గాని నకలును జతపరచవలయునను నిర్బంధము లేదు.

కొండా వేంకటరంగారెడ్డి,
శాసన సభాసభ్యుడు.

కారణ వివరణము

దీవానీ జాబితా ప్రకారము, తజ్వీజుసాని దరఖాస్తువెంట, ఫైసలాయొక్క గాని, డిక్రీయొక్క గాని, హుకుముయొక్క గాని నకలు దాఖలు చేయవలయునను నిర్బంధము తెచ్చుటకు ఆజ్ఞాపించబడియుండకపోయినను, దీవానీ జాబితాలోని ౭౧వ దఫాయందును, కాలనిర్ణయపు ఖానూనులోని ౧౨౨వ దఫాయందలి ౨. వ నిబంధనయందును, వాడబడిన శబ్దములనుబట్టి, అట్టినకలు దాఖలు చేయవలయునను విధాయకము ఏర్పడినది. కనుక ఈ ౭౧వ దఫాయొక్క సవరణ అవసరమయినది

జాజాదాయరీ దరఖాస్తు, యకతర్ఫా ఫైసలాను రద్దుచేయుటకై యియ్యబడు దరఖాస్తులవలెనే తజ్వీజుసాని దరఖాస్తుకూడ మొదట తజ్వీజు అయిన అదాలతులోనే దాఖలు చేయబడుచున్నది కనుక పైరెండువిధములగు దరఖాస్తులలోవలెనే దీని విషయములోకూడ దరఖాస్తు దాఖలుకాగానే సంగతిసందర్భములు తెలిసికొను అవకాశములు అదాలతులో కలవు ఇక ముర్రాఫా దరఖాస్తు సంగతి లేదు. ఆ దరఖాస్తు మొదటి అదాలతులోకాక పై అదాలతులో దాఖలు చేయబడుచున్నందున అట్టి అదాలతువారికి నకలుచూడనిది సంగతులు బోధపడజాలవు. ఈ కారణములవలన జాజాదాయరీ దరఖాస్తు, యకతర్ఫా ఫైసలాను రద్దుచేయవలయునని యియ్యబడు దరఖాస్తుల విషయములో నకలు అక్కరలేదు కనుక తజ్వీజుసాని దరఖాస్తు విషయములో కూడ మొదటి తజ్వీజు నకలు దాఖలు చేయవలసిన అవసరముండగూడదు.

ఇప్పుడు దఫా ౭౧వ లోని శబ్దములు, బ్రిటిష్ ఇండియాలోని దీవానీ జాబితాయొక్క ౪౭ ఆర్డరు ౩ రూలు శబ్దములననుసరించి వ్రాయబడుటలో పొరపాటు జరిగినందున అన్వయము చేయుటలో ఇప్పుడు జరుగుచున్న చిక్కు ఏర్పడినది. దీనికి కాలనిర్ణయపు ఖానూనులోని దఫా ౧౨౨ యందలి శబ్దములుకూడ కొంత తోడ్పడినవి. కనుక ఈ సవరణ ఖానూనుద్వారా అట్టి చిక్కులు తొలగిపోగలవు. నకలు దాఖలు చేయవలయునను నిర్బంధముండుటవలన తజ్వీజుసాని దరఖాస్తులు దాఖలుచేయుటలో అనవసరముగ ఆలస్యమగుచున్నది కనుక ఈ సవరణ చాల అవసరమనిపించినది.

కొండా వేంకటరంగారెడ్డి,
శాసన సభాసభ్యుడు.

మాచందాదారులకు

తమ ఉత్తర ప్రత్యుత్తరములలో చందా నంబరు తెలుపవలెను. లేనిచో జవాబు ఇవ్వబడదు. తమ లేఖలు మేనేజరు పేర వ్రాయవలెను.

నోట్:— చందానంబరు తమకుపంపు పత్రికపైన వుండును.

[మొదటిపేజి తరువాయి]

ఇరిగేషను క్రిందజరిగినపని చూతము. క్రొత్త బావులకై [illegible] ఖర్చుతో పూర్తిచేయబడెను. ఒక సాంకేతికము [illegible], తిరిగి క్రొత్తవిగా [illegible] చేయబడినవాని సంఖ్య ౬౩, వానికైఖర్చు [illegible] రూపాయలు. పెద్దప్రక్కలక్రొత్తవి [illegible] పూర్తి చేయబడిన బావుల సంఖ్య ౧౪, వానికైఖర్చు [illegible]. [illegible] గాక యున్నవి. [illegible] ఖర్చుపెట్టి బావులు పదునొకపద [illegible] సంవత్సరములో తవ్వి వదలి వేసిరి. ౩౦-౧౨-౧౯౩౬ నాడు సిద్ధమగుచున్న బావులసంఖ్య ౧౯. ౧౯౩౬ నుండి ౧౯౩౭ వరకు పూర్తి చేయబడిన బావుల సంఖ్య ౧౪, వానికి ఖర్చు [illegible] రూపాయలు. క్రొత్తపక్కల క్రొత్తగా నిర్మించబడి పూర్తి చేయబడినబావులసంఖ్య ౧౪, వానికైఖర్చు [illegible] రూ.లు. మరి [illegible] బావులింకను నిర్మించబడుచు పూర్తికాకయున్నవి. [illegible] ఖర్చుపెట్టి బావులు సరిగా నీరుపడక పోవుటచే [illegible] సంవత్సరములో తవ్వి వదలివేసిరి. ౩౦-౧౨-౧౯౩౬, నాడు నిర్మాణమగుచున్న బావుల సంఖ్య ౬౭. అదేకాలములో నిరుపయోగ వదలివేయబడిన కుంటల సంఖ్య [illegible], అదేకాలములో ఈబావులకై ఉద్యోగులు, పనిపనిముట్లు, కిరాయమున్నగువానికై మొత్తముపైన [illegible] ఖర్చు అయెను.

కుగ్రామసంస్థానములోని పశ్చిమ గ్రామములలో బావులను త్రవ్వించుటకై కోరుటవలన ప్రభుత్వవారు ౧౯౩౬ లో సహాయకేవలమునుండి అకాలము ౧౯౩౭ వరకు రూ ౩౪౦౦౦లు. బావులకొరకు వారికిచ్చియుండిరి. ఇందులకై రూ [illegible] లు ఖర్చుఅయెను. [illegible] క్రొత్త బావులకట్టబడెను, [illegible] బాగు చేయబడెను. పదిహేడు మొకటుంట్లు త్రవ్వపడి వేయబడెను. ౬ బావులు ఇంకను నిర్మింపబడుచున్నవి

ఇంతేగాక ఈసంస్థానములోని జాగీరుగ్రామములలో బావులను త్రవ్వించుటకై సొమసంస్థానమువారు మంజూరుచేసిన రూ ౨౫౦౦౦లమంచి [illegible] రూ [illegible] ఖర్చుచేసి [illegible] బావులు కట్టించి, [illegible] బాగుచేసిరి. [illegible] మాత్రమే వదలివేయబడెను.

వ్యవసాయపుబావులను కట్టించుటకై మంజూరయిన ౧౦౦౦లనుండి రూ ౬౩౩౩-౧౧-౫ ఖర్చు లింగసుగూరులోనే కొత్త బావులకై చేయబడెను, రెండుపూర్తయినవి, ఒకటి నల్లరేగడ భూమియగుటచే వదలివేయబడెను

నివేదికనుముగించుచు, మజిగారు ఈ సంవత్సరములో తమపబ్ వర్కు కీపరుకు మోటారుప్రమాదములో కాలు విరుగుటయు, సహాయకుడగు [illegible] పలుమారులు ఆజీర్ణవ్యాధియుతప్ప మరియేఉద్యోగికి గాని ఎట్టిజబ్బు చేసియుండలేదనివారు

నివేదికలో విషయము విలువగలది [illegible] గలదు. రెండేండ్లకాలములో రాయచూరుజిల్లా [illegible] అనుగమనించి మజిగారుతీర్మానించినదేమనగా, ఆక్కడనపడేండ్లకొకసారి వర్షపాతములో వృద్ధిక్షయములు జరుగుచుండుననియు, వర్షములుఎక్కువగానుండు దశకములో చెరువులనుండి బావులుఅవసరమగుననియు, కాని తరువాతదశకములో చెరువులునిండి బావుల అవసరమేర్పడుననియు గ్రాహ్యమగుచున్నదని చూపబడినది.

సరిహద్దు రాష్ట్రములలో కల్లోలము

పెష్వారు, మార్చి ౭

సరిహద్దురాష్ట్రములలో కడబిడగానున్నది-వజీర్ స్థాన్ ఖానోగాలోయలలోనున్న ఇ.ఫిటీలు, మతిమౌఢ్యముతో మరల చెలరేగుచున్నారు. ఈమధ్యజబ్బుపడియున్న ఇ.పీ.పకీరుమరల ఇప్పుడు కార్యరంగమునకు దుమికినాడు. ఇతడు మహమ్మదీయమతమునకు చెందినవాడును, మత ప్రచారమునకు చాల ప్రయత్నించువాడును అగుటచే ఇతనికి యీ ప్రాంతములలో గొప్పపలుకుబడియున్నది- అతడు బ్రిటిషుప్రభుత్వపాలనము ఇస్లాంమతమునకు ద్రోహకరమని ప్రచారము చేయుచున్నాడు-

ఈప్రాంతములయందలి కొండ జాతులవారు, ఇ.పి.ఫకీరువదతపతాము బాధ్యులుగానుండజాలమనియు, అతనిని అచ్చటినుండి వెళ్లగొట్టుట తమకుసాధ్యముకాదనియు తెలియపరచిరి.

శాంతియుతముగా యీ వ్యవహారమును పరిష్కరించుటకు ప్రభుత్వమువారు ప్రయత్నము చేయుచున్నను అదియెంతమాత్రమును లాభములేదుకావున ప్రభుత్వమువారు సైనికచర్యనే అనుసరించవలయునని తలంచి సేనలను అపరిమితముగా అలోయలకు పంపుచున్నారు-

ఈ గడబిడల విషయమునుఎత్తి, ఇండియాప్రభుత్వమువారు సరిహద్దురాష్ట్రము నందలి కొండజాతులవారిని లొంగదీసుకొనుటకై సేరప్రయత్నమునంతయూ వృధావ్యయము చేయుచున్నందులకు ఆక్షేపణచేయుచు ఇతర శాసనసభలో మార్చి ౭వ తేదినాడు ఒక తీర్మానము ప్రతిపాదించిరి.

ప్రభుత్వవిధానము తెలివిలోని సంకోచముల కుతావిచ్చి ఆరాష్ట్రమంతటిలో దిముకకు కారణమగుచున్నదనియు, నిష్కారణముగా ఘోరకృత్యాలు జరుగుచున్నవనియు, భయముచేత ఆరాష్ట్రనివాసులు లోబడక ప్రతిఘటించుచున్నారనియు, యీవిధానము జయప్రదము కాలేదనియు ఉపపాదకుడు చెప్పెను.

కృష్ణకొంత మాళవ్యాగారు, ప్రభుత్వవిధానమును నేనుసమర్థించను. వారుచేయు వ్యయమునకు నేనుసమ్మతించను. కాని, సరిహద్దుప్రాంతములు అవిధేయములై యుండుటయే రాజ్యమునకు క్షేమముకాదు. అక్కడితెగలకు ఎన్నటను కాపాడగలశక్తి చాలదు. వారినిలోబరచుకొనవలసినది అవసరమే. కాని విమానములను, విషవాయువులను ఇందుకుప్రయోగించుట సరికాదు." అనిరి. అసాఫ్‌అలీగారి తీర్మానము ను సభవారు ఆమోదించిరి. అనుకూలము ౬౩, ప్రతికూలము ౪౭ వోట్లు వచ్చినవి.

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల	రు	౧-౦-౦
ఇతరులకు	,,	,,	౨-౦-౦

౧౪ : పేజీ తరువాయి

తులయిన భార్యలు వేరొకరిని వివాహము చేసుకుంటే ఇష్టపడి దేవాయుండనగునని అనుకోకుండా, భర్త కొంత జీతం అనిపించుకున్నప్పుడే, అతను గృహ నిర్వహణము చేయగలిగినప్పుడే అని వారు వారికి చేసిన తీర్పు గృహలక్ష్మిలో చూపించి ఆ ఉద్దేశాలను గోలకొండ పాఠకులకు పరిచయం చేస్తున్నాను. తగిన సామర్థ్యం ఉన్నప్పుడు భార్యాభర్తలిద్దరూ సంపాదిస్తే మంచిది. అలా కాక భార్యకు ఆర్థిక స్వాతంత్ర్యం ఇవ్వాలి అంటే తన సంపాదన ఇతరులకు ఎలా అన్నీ ఆమెకే చెందుతాయి చేసి గృహాసంబంధమైన వ్యవహారములన్నీ ఆమె మీద పెట్టి ఆమెకు తగినంత కూడా అనుకూలించి వచ్చునో ఈ ప్రశ్నకు సమాధానము శ్రేయస్కరము. అంతే కాని సంపాదించినప్పుడు కోసనదానికి మామూలు ఉద్యోగస్తులు కావాలనే ఇష్టంలేకపోతే చాలించుకో వడానికి భార్యలకు వీలులేదుగదా అని.

హిందూ సంసారాల్లో ఉన్న చిక్కు ఇది. ఎవరో ఒక్కడు సంపాదిస్తూ ఉండవచ్చు, మిగిలినవాళ్ళంతా తినే ఉమ్మడి కుటుంబ వ్యవసాయ జీవనంలో అయితే, స్త్రీలకు, పురుషులకు, పిల్లలకు, వృద్ధులకు అందరికి తగిన పనులుంటాయి. నగర జీవితం అలాంటిది కాదు. ఒక్క పురుషుడు ఏ ఆఫీసులోనో ఉద్యోగం చేసేవాడుఉంటే అతని మీద సామాన్యంగా, తల్లి, తండ్రి. ఒకవేళ తండ్రి పోతే చదువుకునే తమ్ముళ్ళు భార్యాపిల్లలు ఇంతమంది ఆధారపడి ఉంటారు. అలాంటి పరిస్థితిలో చాలినంత భార్య కూడా తాను సంపాదిస్తే "వేణ్ణీళ్ళకు చన్నీళ్ళ" తోడుగా ఉంటుంది గాని, కనుక ఈ మితవాదులు చెప్పినట్లే అన్ని కుటుంబముల పరిస్థితులూ ఒకే మోస్తరుగా ఉండవు కనుక ఈ తీర్మానం వల్ల క్రొత్త సమస్యలు రాలేవు. ఇది అనవసరమే. యీ సందర్భమేమో! ఆది ఆదర్శం కనుక ఇంత సామర్థ్యం కలిగి ఉండవలెను. ఇది ఏలాగూ విధిగా పోషించవలసిన భార్యకు జీతం ఇవ్వడమా.

కొంచెం ఎన్నో సంబంధం లేని రెండు విషయాలను తీసుకొని ముడిపెట్టి విపరీతార్థాలు తీసినందులో ఈ మితవాదినుల విపరీతోద్దేశాలు స్పష్టం అవుతున్నాయి. పోనీ ఈ జీతాల వాదం విని మామూలు నౌకర్లవలెనే మాకూ జీతాలు కావలెనని అడగటం కోసం. జీతాలు పుచ్చుకోవడం మానరని కొందరి ప్రశ్నలు. "పవిత్రమైన స్త్రీల హృదయాలలో ఉన్నట్టి లుబాటు కోసం, పోనిస్తుందని భావించడంలో అసలు ఈ మితవాదిగారి మనస్సులో నేటి ఈ విజాలన్నీ ఉన్నాయని తెలుసుకోవలసి వస్తున్నది.

ఈ విధంగా ఈ మితవాదులు ఎంతగా అడుగుతున్నా, ఇక మీదట ఈ మహాశయుల ఆటలు ఏమీ సాగవు. స్త్రీలలో అభ్యుదయ సంఖ్య ఎక్కువ అయిపోతూ ఉన్నది. మొన్న భారత శాసనసభలో వచ్చిన విధేయతతో ఉద్యమానికి కొంతవరకు క్రొత్త ఊపిరి వచ్చింది. ఈసారి అసెంబ్లీలో కూడా స్త్రీల సంఖ్య ఎక్కువ అయింది. కనుక స్త్రీలు మునుపటిలాగా భర్తలు మోసగాళ్ళూ పతివ్రతలు బోధ చేసినా కూడా కోరవలసిన శాసనాలన్నీ త్వరలోనే ఆలోచనం సాగించకపోదు.

ఇంతకూ ఈ మాటలను బట్టి ఏమి తెలుస్తున్నది అంటే మన సంఘ సంస్కరణ మహాశయులకు ఎంత చేసినా ఏమో ఒక శంక కల్పించుకొని అవతలి వారిని అపహాస్యం చేయటం తప్ప మరొక సంస్కారం ఏమీ కనుపించదు. ఏపాటి అవకాశం దొరికినా పవిత్ర భారత స్త్రీలు భ్రష్టమై విష పంకంలో పడిపోతారనే భయం మనవాళ్ళను ఇంతలో వదలి పెట్టటంలేదు. కాకపోతే మనం పరిష్కరించుకోవలసిన సంస్కరణలు ఎన్ని లేవు ముఖ్యంగా మన రాష్ట్రములో ఆంధ్ర వాఙ్మయాభివృద్ధి చాలా వెనుకబడి ఉన్నది. తగినన్ని పత్రికలు అయినా లేవు. ప్రతి కులంలోనూ అంతర్విభేదాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఉన్న అసంఖ్యాక అభిప్రాయ భేదాలతో సాంఘిక జనసంఘానికి పొలికలాంటి మార్గం చూపే విజ్ఞాన కాంక్ష ఏమీ మారినట్లు కనబడటం లేదు, ఇవన్నీ ఇలా ఉండగా ఉత్తర హిందూస్థానంలో హిందూ మహమ్మదీయ విభేదాలు లేవు, దక్షిణ హిందూస్థానంలో జస్టిసు, కాంగ్రెస్ విభేదాలు లేవు. మన రాష్ట్రంలో యున్న వృద్ధ విభేదాలు ఎక్కువైపోతున్నాయి కనుక చేతనయితే ఇలాంటి విషయాలలో తగిన సంస్కరణలు చేసుకోవచ్చును. అంతే కాని ఇలా కాలాన్ని ఎందుకు పాడు చేసుకుంటారు మీరు స్త్రీజనాభ్యుదయం మీద అభిమానం ఉంటే చేతనైన సాయం చేయండి. మంచి సలహాలివ్వండి, లేదా పక్కకు తప్పుకోండి. అంతే కాని అనవసర అసందర్భపు విమర్శలు చేసి, ఉద్యమానికి అడ్డుగట్టు వెయ్యకండి. మా ఆశలు మేమే పడుతాము.

[గమనిక:- ఈ వ్యాసం వ్రాయడములో నాకు తోడ్పడ్డ "గృహలక్ష్మి" ౧౯౩౬ జనవరి, డిసెంబరు, ౧౯౩౭ ఫిబ్రవరి మార్చి నెలల సంచికలకు కృతజ్ఞురాలను.]

[illegible]

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the leading Telugu Newspaper of H.E.H. The Nizam's Dominions.

వర్తకులకు
నైజాం రాష్ట్రము ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులలో మీ వర్తక వృద్ధికి ప్రకటనలు గోలకొండ పత్రికలో ప్రకటించుడు

Vol. 11. | Thursday 18—3—1937 | No. 85

'మితవాదులు'

——— శ్రీమతి యెల్లాప్రగడ సీతాకుమారిగారు.

రాజకీయాల్లో మితవాదులు

ప్రతి విషయములోను సంకుచితాభిప్రాయాలు ఉన్న వాళ్లను 'మితవాదు'లంటారు. ఈ మితవాదులకు ఎంతసేపటికీ నూతనత్వం అంటేనే భయం. [illegible] ఏదో ఉన్నంతమటుకే చాలునని పించుతుంది. ముందు రాజకీయాల్లోనే చూద్దాము. కొన్ని సంఘటనలు ఈ మితవాద నాయకులు దరికీ రాకుండా స్వాగతం [illegible], దేశభక్తి [illegible]. తమ మనసులో ఏదో ఒక బిరుదో, పదవో లభిస్తే చాలు: ఇక దేశక్షేమానికి ఎక్కువగా పాటుపడకుండా [illegible] ప్రజలలో ఉత్సాహాన్ని చంపివేస్తుంటారు. నిజానికి గాంధీగారి సత్యాగ్రహ సమయంలో ఈ మితవాద నాయకులు సంధి ప్రయత్నాలు చెయ్యకుండా ఉన్నట్లయితే, అప్పుడు భారత స్వాతంత్ర్యోద్యమం తప్పకుండా ఏదో ఒక గట్టు ఎక్కేది.

హరిజనోద్యమంలో చూడండి ఈ మితవాద నాయకులు ఇప్పటికైనా సంధికొస్తారేమో! అయితే దుష్ప్రవల్లనా, అగ్రవర్ణాలవారు మహాత్మా గాంధీ [illegible] ఎత్తివెయ్యకుండా [illegible] చెయ్యటం అక్కడున్న హరిజనులు [illegible] పోతూ ఉన్నారు.

సాహిత్యంలో మితవాదులు

సాహిత్యంలో కూడా చూడండి కొంతమంది మితవాదులకు ఏమాత్రమూ అభివృద్ధిపనికి రాదు. అయిన్య ఒక "విద్యాశేఖరు"లవారు "నెటకపిత్వా"న్ని విమర్శిస్తూ ప్రగాంతకవులని [illegible] కృష్ణపావ్యకవుల దాకా [illegible] కలియుగాంతందాకా కాళిదాసు వ్రాసిపెట్టి పోయిన కావ్యాలే చాలునూ మనకు మరివేరే కావ్యాలు [illegible] లేదని సెలవిచ్చారు.

సాంఘికాల్లో మితవాదులు

సాంఘికాల్లో కూడా ఇలాగే మితవాదులు చాలామంది ఉన్నారు. నిజానికి ప్రతికూలవాదులకంటె కూడా ఈ మితవాదుల వల్లనే, దేశానికి గాని, సంఘానికి గాని, ఎక్కువ అపకారం జరుగుతుంది. ఏమంటే ప్రతికూలవాదులు ఎంతసేపటికీ లోపల [illegible] ఒకే మోస్తరుగా ఉంటారు. "హిందువులనుప్పుడే స్వతంత్ర్యానికి అర్హత రాలేదు. ఇప్పుడే స్వతంత్ర్యమిస్తే భారతదేశం లో హిందూ మహమ్మదీయులకి ఒకరికొకరు ముట్టించుకోని [illegible]" అని "స్త్రీ [illegible] [illegible]

[illegible]

టీలంటే "వదువు నేర్పవం"అంటారు. ఆ నేర్ప చదువు ఏమిటయ్యా అంటే, వంట, పాట, కుట్లూ ఇవి నేర్పితే స్వతంత్రంవస్తుంది అంటారు. వనే ప్రాసైప్పు స్త్రీలకు ఇవ్వరాదా! ఏనూతన సంస్కారాలు లేకుండానే ఇదివరకట్టి స్త్రీలు కమ్మగా [illegible] వంట చెయ్యటమూ, ఏ వాయిద్యము లూ లేకపోయినా కంఠమెత్తిపోయిగా పాడ టమూ, రకరకముల ఎయినకుట్లు, పూసలకుట్లు, అద్దాలకుట్లు మొదలయినవి కుట్టడమూ చేస్తూనే ఉండేవారు. కాని అందువల్లనాకు ఏమీ స్వతంత్రంగాని గౌరవంగాని అనుభవించలేదు. కనుక క్రొత్తగా మీరుచేసే సంస్కరణాలు ఏమిటీ అని ప్రశ్న. కనుక స్త్రీలకు కొన్ని హక్కులు ఇవ్వాలి, ఇవ్వాలి అని చెప్పుతూ, వారికి కడకి మైనఅన్ని అభిప్రాయాలూ అడ్డుపెట్టే ఈ మితవాదులవల్లనే స్త్రీలల్లో, ఉత్సాహాన్ని చంపి వానిసత్వంలోకి తమని తోస్తూఉంటాయి.

స్త్రీలకు ఇప్పుడున్న వికొక ఏలాకొన్ని హక్కులు కావాలనని, భారత స్త్రీ ఇప్పుడు గృహాలక్ష్మి మాత్రం ఉన్నదని ప్రతివాళ్లూ ఒప్పుకుంటున్నారు. కాని అక్కరలేని సంస్కరణాలు ఏమిటో, ఏ పాశ్చాత్య నీకచికిత్స చేస్తే ఈ వ్యాధి కుదురుతుందో అనే విషయంలోనే మాత్రం అభిప్రాయ భేదాలు కనిపిస్తున్నాయి. ఆ అభిప్రాయ భేదాలవల్ల ఈ అతివాద, మితవాద, ప్రతికూలవాదులు, ఒకరికొకరు మార్గాలుగానూ, సంఘద్రోహులుగానూ, విప్లవకారులుగాను కని పిస్తారు. మితవాదుల ఉద్దేశ్యం ఎక్కువగా విద్యా విజ్ఞానాలు లేనివాళ్లే అతివాదులనీ, కాని తమ మాత్రమయినా విచక్షణా, విజ్ఞానం లేనివాళ్లే మితవాదులుగా ఉండిపోతారని అతివాదుల ఉద్దేశ్యం. కాని ఒక్కటిమాత్రము చెప్పవచ్చును. ఎవరికిగాని విశాలభావములు, స్వతంత్రోద్దేశ్యములు, జన్మతో రావలసినదేకాని, డిగ్రీలవల్ల ఎంతమాత్రమూ రావు.

ఇంతకూ స్త్రీలస్థితి ఇప్పుడు ప్రపంచంలో ఒక్కొక దేశానికి ఒక్కొక్క మోస్తరుగా ఉన్నట్లున్నది. అమెరికా దేశంలో స్త్రీలు పురుషులకంటే తెలివిగలవారని భావింపబడుచూ ప్రపంచమంతటిలోకి ఎక్కువ గౌరవం పొందుతూ ఉన్నారు. వీరు పురుషులతో కలిసి చదువు కొని [Co-education] వాళ్లు, జడ్జీలు, ఇన్ని వాళ్లు మొదలయిన అన్ని ఉద్యోగాలు చేస్తూ ఉన్నారు. [illegible] స్త్రీలు [illegible]

[illegible]

రం ఒకరివ్వా స్త్రీలకు మాత్రమే ఉన్నది. వీరు కూడా అన్ని శాఖల్లోను, పరిశ్రమాగా రాజ్యాలోను పనిచేస్తారు. ఇప్పుడు వీరిని సైన్యంలోనికి, పోలీసులలోకి కూడా తీసుకుంటున్నారు. తురుష్క స్త్రీలు, నిన్నమొన్న టివరకు మహమ్మదీయ స్త్రీలవలెనే, అనేక సాంఘిక దురాచారాలలో, మూఢనమ్మకములలో బురఖాలలో అవిద్యలో, మునిగిపోయిన ఈతురుష్క స్త్రీలు ఇప్పటిని యింతే ముస్తఫా కెమాల్ పాషా అధికారం వహించినప్పటినుంచీ అద్భుతంగా మారిపోయి పురుషులతో కలిసి విద్య నేర్చుకుంటూ అన్ని అధికారాలూ అనుభవిస్తున్నారు: రష్యాదేశంలో స్త్రీలు ఎక్కువగా వైద్యవిద్యాశాఖల్లో పని చేస్తారు. ఇప్పుడు వీరికికూడా సైన్యాల్లో తర్ఫీయాతు ఇస్తున్నారు. ప్రస్తుతపు దిల్లీ [illegible] సభలో [illegible] మంది స్త్రీలున్నారు. జపాను స్త్రీలు గృహాలను సుందరంగా ఉంచటమే వారికి ముఖ్యధర్మంగా ఎంచుతూ ఎక్కువ స్వేచ్ఛ ననుభవించుచున్నారు. ఇప్పుడు వీరిని పోలీసులలో తీసుకుంటున్నారు. జర్మనీ స్త్రీలు [illegible] క్రిందటివరకూ ఇతర పాశ్చాత్య స్త్రీలవలెనే స్వతంత్రులుగా ఉండేవారే కాని ఇప్పటి డిక్టేటరు "హిట్లరు" అధికారం రాజ్యాకాంక్ష, ఎక్కువయిన తరువాత స్త్రీలందరు గృహములలోనికి తరుమబడి అనేక నిర్బంధములను లోబడి ఎక్కువమంది పిల్లలను కనటమే ముఖ్యకర్తవ్యముగా ఎంచుతూ ఉన్నారు. ఇటలీ స్త్రీల స్థితి ఇంతకన్న ఘోరము గానున్నది. ఇక్కడ ముస్సోలినీ మహాశయుడు పురుషులకందరికీ నిర్బంధవిద్య నేర్పుతూ స్త్రీలచేత మురికి పనులన్ని చేతగూడ పరిశ్రమలలో నిర్బంధముగా కఠినకార్యములను చేయించుచున్నాడు. ప్రపంచమంతా అభివృద్ధిని గరిష్టా ఉన్నది కాని ఏమీ [illegible] కనిపించడములేదు. మొత్తంమీద ఈ రెండు దేశాల్లోనూ డిక్టేటరుల రాజ్యతృష్ణ వల్ల శాంతిసౌఖ్యాలు పూర్తిగా మేరలో లేకుండాపోయినవి. వీటన్నిటికి ఉత్తర ధ్రువ ప్రాంతంలో ఉన్న ఎస్కిమోలలో స్త్రీల ను అవసరమైతే మారకం చేస్తుంటారుట.

గ్రంథం పెరిగిపోతూఉన్నది. ఈవిధంగా దేశానికొక మోస్తరుగా స్త్రీల స్థితి ఉన్నప్పటికీ మొత్తంమీద నాగరిక దేశము లన్నిటిలోనూ స్త్రీలు చాలాభాగం ముందుకు వెళ్లిపోయినారు. కాని మనమితవాద నాయకులు మాత్రం ప్రపంచపరిస్థితులు గమనించకుండానే రంగులువుట్టలను [illegible] [illegible]

[illegible]

రామకోటేశ్వరరావుగారు ప్రాచ్య విజ్ఞానములను నికి రావన్నారనీ, సంగ్రామసింహాగారు స్త్రీలు స్వేచ్ఛకోరలేనని కోరటమే అసందర్భం అని అన్నారనీ—ఈ మోస్తరుగా ఎక్కడెక్కడి వో ఉదహరణాలన్ని తీసుకవచ్చి స్త్రీలలో ఉత్సాహాన్ని చంపివెయ్యడానికి ప్రయత్నంచేస్తుంటారు. కాని పైవారందరూ ఇతర విషయాల్లో మహాత్ములైనప్పటికీ, స్త్రీ స్వాతంత్ర్యోద్యమానికి తమజీవిత సర్వస్వమూ ధారపోస్తూ స్త్రీసంఘములోని కష్టసుఖములను కనిపెట్టి నిజమైన స్త్రీహృదయముతో వెల్లడిచేసే స్త్రీల ఉద్దేశ్యములకు పైవారిమాటలకన్న ఎక్కువవిలువ ఉంటుందనేసంగతి మనమంతా అంగీకరించకతప్పదు.

ఇలాటి మితవాదశిఖరులయిన నేపటికా యమ్మంటి స్త్రీ జనాభ్యుదయాభిలాషిగారు వివరంగా తమకు తోచిన కొన్ని సందేహములు 8-3-37 నాటి గోలకొండపత్రికలో వెలువరించారు. ఆసందేహం ఏమిటంటే నేను ఒకమారు ఒక వ్యాసంలో ఒకసందర్భంలో వ్రాసిన ఒకవాక్యానికిన్నీ ఇంకొకమారు ఇంకొక వ్యాసంలో ఇంకో సందర్భంలో వ్రాసిన ఇంకొకవాక్యానికిన్నీ విరుద్ధం కనిపిస్తున్నదట.

ఇదివరకు నేను ఒకటి రెండు వ్యాసముల్లో స్త్రీలలో అవసరము, అవకాశము, సామర్థ్యము ఉన్న వాళ్లు ఉద్యోగములచేగాని, పరిశ్రమల చేగాని, వ్యాపారముచేగాని, ధనము సార్జింప వచ్చును. అనియు, "అవసరమువచ్చినప్పుడు, అక్కరకు ఉపకరించువిద్య" నే స్త్రీలు నేర్చుకొనుటమంచిదనియు, "ప్రత్యేకముగా స్త్రీ సంఘమంతయూ ఈయూ విద్యలనుమాత్రమే నేర్వవలెనని శాసించుట కెవ్వరికినీ అధికారము లే"దనియు, "స్త్రీసంఘమంతయూ వంటకుట్లు, పాట మాత్రమేగాక ఇష్టమువచ్చినవిద్య నేర్చుకొను అధికారము గలిగియుండవలె"ననియు వ్రాసియున్నాను. అంతేగాని శ్రీ అనాముకులు గారు తలచినట్లు స్త్రీలెవ్వరూ అలితకళలు నేర్వరాదనీ, అంతా ఉద్యోగాలు చెయ్యవలెనని ప్రభుత్వశాసనం ఒకటికావలెనీ, నేను కాక మరేఅతివాదిని కాని ఏసందర్భములోనూ వ్రాసియుండలేదు. కాని ఎప్పటికయినా మాఅతివాదులు చెప్పేది ఏమిటంటే స్త్రీలకు అన్నిశాఖలలోను చదివేఅధికారం ఉండాలిఅని [డిసెంబరు గృహలక్ష్మిలోని పోటీవ్యాసములను చూడుడు.]

[illegible] విషయము, మన మితవాదిగారు [illegible] వ్రాసింది ఎ [illegible] వ్రాశారు గాని యుగ [illegible] "[illegible]" గృహలక్ష్మి లో [illegible] "[illegible]" మొత్తంమీద ఇద్దరికోసం ఆనామకులే అవమాన [illegible] కే మోస్తరుగా ఉన్నాయి. [illegible], విద్యా

౧౩ వ పేజీ చూడుడు

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda PowerPress Hyderabad. Editor K. Balakrishna Reddy.